కౌలు రైతులకు 'రైతుభరోసా' అందించాలి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్

జనగామ, జూలై 10 (నమస్తే తెలంగాణ) : కౌలు రైతులకు రుణార్హత కార్డులు, రైతుభరోసాలో పంట పెట్టుబడి సాయం అందించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బ్యాంకుల సర్వే ప్రకారం రాష్ట్రంలో 24 లక్షల మంది కౌలు రైతులు 35 లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో మొదటి రెండు సంవత్సరాలు కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇచ్చారన్నారు. కౌలు రైతుల పక్షాన నాలుగు అంశాల అమలుకు డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. పంట రుణాలు, పంటల బీమా, ప్రభుత్వ పథకాలు (సబ్సిడీ), ప్రకృతి వైపరీత్యాల పరిహారం ఇవ్వడంతో భూ యజమానుల హక్కులకు ఎలాంటి ప్రమాదం లేదన్నారు. లోన్ ఎలిజబిలిటీ కార్డ్‌పై ఈ కార్డు ద్వారా భూ యజమానికి వ్యతిరేకంగా కౌలుదారు ఎలాంటి సాక్షంగా వినియోగించరాదు అనే నిబంధన ఉందన్నారు. అందువల్ల రుణ కార్డుల వల్ల రైతులకు ఎలాంటి నష్టం లేదని చందూనాయక్ తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కౌలుదారులకు రైతుభరోసా, పంట రుణాలు, పంటల బీమా వర్తింప చేస్తాయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉద్యమస్ఫూర్తి స్తూపం పోస్టర్ ఆవిష్కరణ

బచ్చన్నపేటలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సతీశ్

బచ్చన్నపేట జులై 10: జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంట మైదానంలో త్వరలో ఉద్యమ స్ఫూర్తి స్తూపం ఏర్పాటు చేయనున్నట్లు ఐక్యకార్యాచణ కమిటీ నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో వారు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన జయశంకర్ సేవా సమితి చైర్మన్ కొత్తపల్లి సతీశ్ స్తూపం నిర్మాణం కోసం రూ.లక్ష విరాళంగా అందించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరుల త్యాగాలకు గుర్తుగా జిల్లా కేంద్రంలో స్తూపం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవ దృక్పదాన్ని అలవర్చుకోవాలని కోరారు. కరోనా సమయంలో పేదలకు తాను అందించిన సాయాన్ని గుర్తు చేశారు. జయశంకర్ సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టానని, భవిష్యత్‌లోనూ కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళపల్లి రాజు, కౌశిక్, అజయ్, నీల రమేశ్, నవీన్ పాల్గొన్నారు.

రఘునాథపల్లి అంగడి వేలం వాయిదా

అంగడి వేలంలో పాల్గొన్న అధికారులు

రఘునాథపల్లి, జూలై 10: మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే అంగడిలో మేకలు, గొర్రెలు, కూరగాయాల క్రయ విక్రయాలకు సంబంధించిన వేలం తక్కువకు కోట్ చేయడంతో వాయిదా వేశారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కమ్యూనిటీ హాల్‌లో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఎంపీవో వెంకటేశ్వ ర్లు సమక్షంలో వేలం పాట నిర్వహించారు. రూ.42,22,240కు సర్కారు వేలంగా ప్రకటించారు. గత సంవత్సరం రూ.30 లక్షలకు గండె ప్రదీప్ మేకలు, గొర్రెలు, కూరగాయల క్రయవిక్రయాల వేలం దక్కించుకుని ఏడాది కొనసాగించారు. ఈ సారి వేలం పాటలకు 16 మంది హాజరయ్యారు. తక్కువకు కోట్ చేయడంతో దీనిని వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈనెల 15న మరోసారి వేలం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వీరవనతి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 10 : తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గురువారం డివిజన్ కేంద్రంలో ఆవిష్కరించనున్నట్లు రజక సంఘం అధ్యక్షుడు పొన్న ఉపేందర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆవిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ సమాశంలో నాయకులు పొన్న సత్యనారాయణ, పొన్న రవి, రమేశ్, రాజశేఖర్, రవి, చందు, గౌతం, శ్రీను పాల్గొన్నారు.

వన మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి : ఆర్డీవో

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 10 : మండలంలోని శివునిపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నిర్వహించే వన మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీవో డీఎస్ వెంకన్న తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరవుతున్నారని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323325

PLOT FOR SALE
★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323326

నలంద గోల్డెన్ ఆఫర్
★ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG. అక్టోబర్ పరీక్షల్లో 100% పాస్ గ్యారంటీ, 10th, ఇంటర్ ఫెయిల్ అయితే రీకౌంటింగ్ ద్వారా పాస్. ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Ph: 8019383310.
NT-325878

CHANGE OF NAME
★I, AKKARAJU SAROJINI SWARAJYALAXMI, W/o. AKKARAJU SURYA PRAKASH RAO, R/o. H.No. 13-2-255/1, Mattewada, Warangal, T.S.,-506002, India, have Changed my Surname & Name to KARANAM SAROJINI and solemnly declare.
NTW-00

CHANGE OF NAME
★I, LINGAMPALLY MANJULA (New Name), previously called LINGAMPALLI MANJULA (Old Name), and residing at H.No. 2-6-1085, KLN Reddy Colony, Hanamkonda, Hanumakonda District- 506 001, T.S, India, and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పాఠశాలల్లో అభివృద్ధి పనుల పరిశీలన

- విద్యార్థుల సమస్యలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్
- మరుగుదొడ్ల నిర్మాణం, వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం

స్టేషన్‌ఘన్‌పూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ల్యాబ్‌ను పరిశీలిస్తున్న స్టేట్ విజిటింగ్ టీమ్ సభ్యులు

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 10 : డివిజన్ కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌తోపాటు మండలంలోని సముద్రాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. 'మన ఊరు – మన బడి'లో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న పనులను వెంటనే పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను పింకేశ్‌కుమార్ ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు వసతులు కల్పించాలని, అవసరమైన మేరకు మరుగుదొడ్లను నిర్మించాలని, పాఠశాలల పరిసరాలను గ్రామ పంచాయతీ సిబ్బందితో పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే కోడిగుడ్ల పరిమాణం చిన్నగా ఉండడంపై ప్రశ్నించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని పాఠశాలలో తాగునీటి సమస్యతో పాటు ఇతర సమస్యలను తెలుసుకున్నారు. మండల విద్యా వనరుల కేంద్రానికి అనుబంధంగా ఉన్న భవిత కేంద్రంలోని దివ్యాంగ, ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు మరుగుదొడ్లు లేవని అదనపు కలెక్టర్ దృష్టికి పలువురు తీసుకురాగా ఆయన వెంటనే స్పందించారు. వీటికి కూడా ఎస్టిమేషన్ వేసి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కొమురయ్య, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, ఎంపీవో సుధీర్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి మంజుల, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, త్యాగం రవికుమార్, శ్రీకాంత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులపై అధికారుల ఆరా..

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను స్టేట్ విజిటింగ్ టీమ్ అధికారులు బుధవారం అకస్మిక తనిఖీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎం సంపత్ విలేకరులకు తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు స్టేట్ విజిటింగ్ టీమ్ సభ్యులు వనజ, డాక్టర్ ఎ వాణి బుధవారం ఉదయం ప్రేయర్ కంటే ముందుగానే పాఠశాలను సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతంతోపాటు వారి సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదులు, టాయిలెట్స్‌ను పరిశీలించారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ ఇచ్చారా, మెను ప్రకారం మధ్యాహ్న భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ క్లాస్ రూంలో అందిస్తున్న బోధనను పరిశీలించారు. నెల రోజుల్లో మరోసారి అధికారులు తనిఖీ చేస్తారని వివరించినట్లు ప్రధానోపాధ్యాయుడు సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, చంద్రశేఖర్, రమేశ్, ఎమ్మార్సీ సిబ్బంది గిరి పాల్గొన్నారు.

నేడు కడవెండికి మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, జులై 10: మండలంలోని కడవెండి మాజీ సర్పంచ్ అస్నాల శ్రీనివాస్‌రావు వర్ధంతిని గురువారం నిర్వహిస్తున్న నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతున్నారని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీనివాస్‌రావు స్మారక స్తూపానికి నివాళులర్పించిన అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సభలో మాట్లాడుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

మొక్కలను సంరక్షించాలి : ఎంపీడీవో

బచ్చన్నపేట, జులై 10: వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో బుధవారం ఆయన మొక్కలు నాటి నీళ్లు పోశారు. రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ భూ ముల్లో మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. గ్రామాల్లో నాటిన మొక్కలను పంచాయతీ కార్యదర్శులు కాపాడాలని సూచించారు. ఇందుకోసం ప్రణాళిక ప్రకారం గ్రామ కార్యదర్శి, సిబ్బంది కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫొటోను కరెన్సీపై ముద్రించాలి

ముంబాయిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ, జూలై 10 (నమస్తే తెలంగాణ) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీపై ముద్రించాలని కోరుతూ ఈ నెల 29, 30, 31 తేదీల్లో న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్న కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి(సీఏపీఎస్) జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురామ్ తెలిపారు. దీనిపై సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం ముంబాయిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెండో మనుమడు భీమ్‌రావు యశ్వంత్ అంబేద్కర్ చేతుల మీదుగా అంబేద్కర్ స్థాపించిన ప్రింటింగ్ ప్రెస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భీమ్‌రావు యస్వంత్ అంబేద్కర్ మాట్లాడితూ న్యాయమైన డిమాండ్ సాధనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ, మహారాష్ట్ర రాష్ట్ర బాధ్యులు మూల్ నివాసి మాలజీ, సంటి శంకర్ మహారాజ్, చాంద్ అహ్మద్ షేక్, శ్యాం దావన్, రోహన్ సరోల్, పిట్టల రాజు, గట్టగల్ల బాబు, చింత శ్రీను పాల్గొన్నారు.

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

లింగాలఘనపురం, జూలై 10: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌పాషా పరిశీలించారు. తొలుత అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి పిల్లల ఎత్తు, బరువును నమోదు చేయాలని సూచించారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, వస్తువులను పరిశీలించారు. అనంతరం నవాబుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో తెలుగు పద్యాలు చదివించారు. గణితానికి సంబంధించిన కొన్ని లెక్కలను కలెక్టర్ బోర్డు మీద రాయించి విద్యార్థుల మేధాశక్తిని పరిశీలించారు. విద్యా బోధనలో వినూత్న పద్ధతులను పాటిస్తే పిల్లలు శ్రద్ధగా వింటారని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. అమ్మ ఆదర్శపాఠశాల పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయించాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో సీడీపీవో రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, జూలై 10: రాజకీయాలకతీతంగా అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. పారదర్శకంగా లబ్ధిదారులకు అందేలా చూస్తామన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో మండలంలోని 62 మంది లబ్ధిదారులకు రూ.62,06,572 విలువైన చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తుందని, ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందులో అవినీతికి ఆస్కారం లేదన్నారు. సమస్యలుంటే నేరుగా తనను కలువాలని, ఎవరికీ లంచాలు ఇవ్వొద్దని ఆమె ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో అవుల రాములు, ఆర్ఐలు రాకేశ్, శరత్‌చంద్ర, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరి భార్గవ్, నాయకులు కారుపోతుల శ్రీనివాస్, చిలువేరు కృష్ణమూర్తి, ఎర్రబెల్లి రాఘవరావు, పోగు శ్రీనివాస్, జలగం కుమార్, గాదె పాక భాస్కర్, భూమ రంగయ్య, గుగ్గిళ్ల ఆదినారాయణ, గొనె మహేందర్, బొమ్మగాని భాస్కర్, నలమాస రమేశ్, లావుడ్యా భాస్కర్, బండిపెల్లి మణెమ్మ, మాదాసు హరీశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జయంతి

పౌష్టికాహారం తీసుకోవాలి

చిల్పూరు, జూలై 10 : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ జిల్లా అధికారి జయంతి అన్నారు. మండలంలోని మల్కాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆమె పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ కేంద్రాల్లోని టీచర్లకు సూచించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, పౌష్టికాహారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దులమ్మ, అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కడియం

వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 10 : రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఆర్ అండ్‌బీ రోడ్ల నిర్మాణం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అవసరమైన మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లు కడియం శ్రీహరి తెలిపారు.

లూయిస్‌కు నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

లూయిస్ డాగురెకు ఫొటోగ్రాఫర్ల నివాళి

పాలకుర్తి, జూలై 10: కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రాపోలు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు పట్టూరి శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు ఎడవెల్లి వెంకన్న, కార్యదర్శి గజ్జి రాజు, ఉపాధ్యక్షుడు గుడికందుల నాని, ప్రధాన కార్యదర్శి చిన్నబోయిన అశోక్, కోశాధికారి చిలుముల్ల బాబు పాల్గొన్నారు.

'జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్'

రఘునాథపల్లి, జూలై 10: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులపై ఆంక్షలు విధిస్తూ వారి హక్కులను కాలరాస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉస్మానియా యూనివర్శిటీ సాక్షిగా డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా దీనిని కవర్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టు పై పోలీసులు జూలుం ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమన్నారు. తాము అధికారంలోకి వస్తే ఎవరిపై ఎలాంటి ఆంక్షలు ఉండవని చెప్పిన రేవంత్‌రెడ్డి సర్కారు నేడు మీడియాపై ఉక్కుపాదం మోపుతున్నారని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బాష్పవాయువు వదులుతూ, పోలీసుల ఆంక్షలతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను, విద్యార్థులు, నిరుద్యోగులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

దవాఖానను తనిఖీ చేసిన డాక్టర్ సుగుణాకర్‌రాజు

రోగులతో మాట్లాడుతున్న సుగుణాకర్‌రాజు

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 10 : డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి డాక్టర్ సుగుణాకర్‌రాజు బుధవారం తనిఖీ చేశారు. వైద్యుల హాజరు రిజిస్టర్‌తోపాటు రోజు వారీ ఓపీ వివరాలను, నార్మల్ డెలివరి రిపోర్టు, మందుల వివరాలను సూపరింటెండెంట్ డాక్టర్ వీరాంజనేయులును అడిగి తెలుసుకున్నారు. బాలింతల ఆరోగ్యాన్ని పరిశీలించి తీసుకోవాలసిన జాగ్రత్తలను సూచించారు. డాక్టర్లు సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెలలో ఏడు సాధారణ ప్రసవాలు జరిగిన నేపథ్యంలో ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సంధ్య, శంకర్, ప్రదీప్, రవికుమార్, ఫార్మాసిస్టు వెంకటకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

దేవరుప్పుల, జూలై 10: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని చదివితే ఉన్నత స్థాయికి ఎదుగొచ్చని కామారెడ్డిగూడేనికి చెందిన మహ్మద్ రసూల్, జకీర్ బ్రదర్స్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రకుమార్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను రసూల్, జకీర్ బ్రదర్స్ ఘనంగా సన్మానించి మెమెంటోతో పాటు నగదు పారితోషికాలను అందించారు. వీరిలో భూక్యా మౌనికకు రూ.3 వేలు, జ్యోతికకు రూ.2 వేలు, భూక్యా వైష్ణవికి రూ. వెయ్యి, వర్రె నరేశ్‌కు రూ.వెయ్యి అందించారు. ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు ఏటా రసూల్, జకీర్ సోదరులు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. పాఠశాలలో గత కొన్నేళ్లుగా పని చేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఇంజమూరి శ్రీలత, చంద్రకళ, రజనీరెడ్డి, కృష్ణకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శోభారాణి, అరుణ, అన్వర్‌సుల్తానా, అమ్మబడి అధ్యక్షురాలు పులిపంపుల మమత, చింత నిఖిల్, సాయినేత, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో పోస్టర్ మేకింగ్ పోటీలు

జనగామ, జూలై 10 (నమస్తే తెలంగాణ) : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం అన్ని మండల కేంద్రాల్లో జిల్లా స్థాయి పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి రాము కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యాశాఖ మండల నోడల్ అధికారుల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహిళల సాధికారత, సమానత్వాన్ని సాధించడం, మెరుగైన ప్రపంచం కోసం జనాభా నియంత్రణ లేదా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం అనే అంశాలపై పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్స్ నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఈనెల 12న జనగామలోని ఏకశిల బీఈడీ కాలేజీలో జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్స్ నిర్వహిస్తామని రాము తెలిపారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తామని, దీనిపై హెడ్మాస్టర్లు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి

కోడిగుడ్లను పరిశీలిస్తున్న వినోద్‌కుమార్

బచ్చన్నపేట, జూలై 10 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని డీఏవో, మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని తమ్మడపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. చిన్నారుల హాజరు, వారికి అందిస్తున్న మెనూను పరిశీలించారు. బాలింతలు, గర్భిణులు ఎంత మంది ఉన్నారు. వారికి సరైన సమయంలో పౌష్టికాహారం అందిస్తున్నారా? లేదా అని అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ తల్లీబిడ్డలు ఆరోగ్యం ఉండాలంటే అంగన్‌వాడీ కేంద్రం నుంచి అందిస్తున్న పౌష్టికాహారం, కోడిగుడ్లు తీసుకోవాలని సూచించారు. అవకతవకలు జరిగితే సహించేలేదని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సౌజన్య ఉన్నారు.

పాఠశాలకు ఏకరూప దుస్తుల అందజేత

విద్యార్థులకు యూనిఫామ్స్ అందిస్తున్న రామచంద్రయ్య

దేవరుప్పుల, జులై 10: మండలంలోని కడవెండి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బుధవారం ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయుడు అందించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతలు యూనిఫామ్స్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నది. ఈ నేపథ్యంలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఇప్పటికే మొదటి జత దుస్తులను అందించగా, రెండో జతను రెండు రోజులుగా పాఠశాలలకు చేరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐకేపీ సీసీ రామచంద్రయ్య కడవెండి ప్రాథమిక పాఠశాలకు 127 జతలు, ఉన్నత పాఠశాలకు 60 జతలు హెచ్ఎంలు ఎస్ఎన్ రాజు, రమేశ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఏవో దొడ్డి భిక్షపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

మృతుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

కొడకండ్ల, జూలై 10 : మండలంలోని ఏడునూతులకు చెందిన మాజీ వైస్ ఎంపీపీ వీరసోములు సోదరుడు మిట్టపల్లి శేఖర్ మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మాజీ వైస్ ఎంపీపీ వీరసోములు, ఎలికట్టె సోమన్న ఉన్నారు.

మత్స్యకారును సత్కరిస్తున్న నాగులు

ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

జనగామ రూరల్, జూలై 10 : జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని బుధవారం జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మత్స్యశాఖ జిల్లా అధికారి బానోత్ నాగులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మత్స్యకారులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం పలువురిని సత్కరించారు. జిల్లా చీఫ్ ప్రమోటర్ నీల రాజు, మత్స్యశాఖ డైరెక్టర్లు నిమ్మల స్వామి, వద్ది వెంకటయ్య, నీల గట్టయ్య, రఘు, భిక్షపతి, పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 10 : మండలంలోని నమిలిగొండ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేజీబీవీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వీ కృష్ణవేణి తెలిపారు. బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అసిస్టెంట్ కుక్, స్కావెంజర్ (స్వీపర్),మూడు పోస్టులను అటెండర్ కాంట్రాక్టు పద్ధతిపై నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కృష్ణవేణి పేర్కొన్నారు. అసిస్టెంట్ కుక్, స్కావెంజర్ (స్వీపర్) పోస్టులకు ఏడో తరగతి, అటెండర్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత ఉండాలన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలానికి చెందిన వారు ఈ నెల 13వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు.

అమ్మవారికి నైవేద్యం తీసుకెళ్తున్న గిరిజన మహిళలు

గోప్యానాయక్ తండాలో సీత్లా వేడుకలు

దేవరుప్పుల, జులై 10: మండలంలోని గోప్యానాయక్ తండాలో సీత్లాదేవి(దాటుడు) వేడుకలను మంగళవారం సంప్రదాయరీతిలో నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే గిరిజనులు ప్రతి సంవత్సరం వానకాలంలో పచ్చదనం అలముకున్న వేళ సీత్లా భవానీ వేడుకలు నిర్వహిస్తారు. దాటుడు పండగను సంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారు. పశువులకు పూజలు చేయడం, మహిళలు సామూహికంగా వెళ్లి కుల దేవతకు నైవేద్యం సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో గోప్యానాయక్ తండాలో సంబురాలు జరుపుకున్నారు.